# నవభూమి హైదరాబాద్

08 జనవరి,2025 బుధవారం|పేజీలు:9

www.epaper.navabhoomi.in


# రియాల్టీ జోష్

- గృహ విక్రయాల్లో 12 శాతం వృద్ధి
- 2024లో రికార్డు స్థాయిలో అమ్మకాలు
- ప్రీమియం గృహాలకు డిమాండ్
- 8% పెరిగిన ఇళ్ల ధర: నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక వెల్లడి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** హైదరాబాద్ స్థిరాస్తి (రియల్టీ) రంగంలో జోరు కొనసాగుతోంది. గత ఏడాది కూడా నగరం, దాని చుట్టుపక్కల రికార్డు స్థాయిలో కార్యాలయ (ఆఫీస్ స్పేస్) భవనాలు, నివాస గృహాలు అమ్ముడయ్యాయి. ఈ కాలంలో హైదరాబాద్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా 1.03 కోట్ల చదరపు అడుగుల (ఎస్ఎఫ్‌టీ) విస్తీర్ణం గల ఆఫీస్ స్పేస్ అమ్మకం లేదా లీజు లావాదేవీలు నమోదయ్యాయి. 2023తో పోలిస్తే ఇది 17 శాతం ఎక్కువ. 2020 తర్వాత నగరంలో కార్యాలయ స్థలాలకు ఇంత భారీగా డిమాండ్ ఏర్పడటం ఇదే మొదటిసారి. గత ఏడాది నమోదైన లీజుల్లో 77 శాతం హైటెక్ సిటీ ప్రాంతంలోనే నమోదవడం విశేషం. దీనికి తోడు గత ఏడాది కొత్తగా 1.56 కోట్ల ఎస్ఎఫ్‌టీ ఆఫీస్ స్పేస్ నిర్మాణం పూర్తయింది. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 139 శాతం ఎక్కువ. రియల్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా సంస్థ విడుదల చేసిన 'ఇండియా రియల్ ఎస్టేట్: రెసిడెన్షియల్ అండ్ ఆఫీస్' (2024జూలై- డిసెంబరు) నివేదిక ఈ విషయాలు తెలిపింది. నివాస గృహాల మార్కెట్లోనూ అప్‌ట్రెండ్ కొనసాగింది. గత ఏడాది జీహెచ్ఎంసీ పరిధిలో 36,974 నివాస గృహాలు అమ్ముడయ్యాయి. 2023తో పోలిస్తే ఇది 12 శాతం ఎక్కువని ఆ నివేదిక తెలిపింది. ధరలపరంగా చూసినా 2023తో పోలిస్తే నివాస గృహాల ధర సగటున 8 శాతం పెరిగింది. అయితే కొత్త నివాస గృహ ప్రాజెక్టుల ప్రారంభం మాత్రం కొద్దిగా నీరసించింది. గత ఏడాది మొత్తానికి నగరం, దాని చుట్టుపక్కల 44,013 నివాస గృహాలకు సంబంధించిన ప్రాజెక్టులు మాత్రమే ప్రారంభమయ్యాయి. అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఇది 6 శాతం తక్కువ. ప్రస్తుతం హైదరాబాద్‌లో రూ.కోటి నుంచి రూ.2 కోట్ల మధ్య ధర ఉన్న ఇళ్లు హాట్ కేకుల్లా అమ్ముడుపోతున్నాయి.

# శేరిలింగంపల్లిలో పర్యటించిన మేయర్

- పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్లు
- హాజరైన జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు





**షేర్ లింగంపల్లి జనవరి 7 నవభూమి ప్రతినిధి-** శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మీ, పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, జోనల్ కమీషనర్ ఆర్.ఉపేందర్ రెడ్డి, శేరిలింగంపల్లి సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ముకుంద్ రెడ్డి, చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ పి.మోహన్ రెడ్డి, జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు మంగళవారం పరిశీలించారు. కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథ్ రెడ్డి తమ డివిజన్ల పరిధిలోని సమస్యలు, చేపట్టవలసిన అభివృద్ధి పనులను మేయర్, ఎమ్మెల్యే, అధికారులకు వివరించారు.

మియాపూర్ డివిజన్ పరిధిలోని మయూరి నగర్ లో నిర్మించిన ఎంజెఎం పార్క్, మక్త పెద్ద చెరువు, పటేల్ చెరువు ఔట్ లెట్, చందానగర్ డివిజన్ పరిధిలో మియాపూర్ పోలీస్ స్టేషన్ రోడ్డు, భవానీపురం నాలాను పరిశీలించారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి వెజిటబుల్ మార్కెట్, లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి, రైల్వే స్టేషన్, గోపి చెరువును పరిశీలించారు. రూ. 4కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న అండర్ బ్రిడ్జి కల్వర్ట్ పనులను పరిశీలించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. గచ్చిబౌలి వైపు వెళ్లే వాహనదారులు గుల్మోహర్ పార్క్ సిగ్నల్ వద్ద ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యను పరిశీలించి రోడ్డును విస్తరించి శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాలన్నారు. జోనల్ కార్యాలయం ఎదురుగా నూతనంగా చేపట్టిన ప్రధాన రహదారి రోడ్డు వెడల్పు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుల సంరక్షణతో పాటు వాటి సుందరీకరణకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ప్రధానంగా విలువైన చెరువు స్థలాల సంరక్షణ, చెరువు కట్టల పటిష్టం, డ్రైనేజీ నీరు చేరకుండా డైవర్షన్ ఛానెళ్ల నిర్మాణం, వాకింగ్ ట్రాక్, పచ్చదనం సహా పలు ఇతర అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీర్ ఇన్ చీఫ్ భాస్కర్, జోనల్ ఎస్ఈ శంకర్, ఈఈలు దుర్గా ప్రసాద్, రాజు, డీఈ ఆనంద్, ఏఈలు సంతోష్ కుమార్ రెడ్డి, భాస్కర్, ఇరిగేషన్ డీఈ నళిని, ఏఈ పావని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సియోల్ బాంబులు పేలుతున్నాయ్

## కేటీఆర్‌పై పొంగులేటి వ్యంగ్య బాణాలు



**హైదరాబాద్, జనవరి 7, నవభూమి ప్రతినిధి-** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు.. ఒప్పులు తేల్చేది కోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారు? అని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు. కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు. ఆ పార్టీకి అంత నగదు ఎలా వచ్చిందంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భూభారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగు తోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వ లేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగు తుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు. అసలు ఉన్నాడా? లేడా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు. మరోవైపు తన క్వాష్ పిటిషన్‌ను మంగళవారం తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. ఈ సమయంలో ఆర్డర్ కాపీలో జడ్జి జస్టిస్ లక్ష్మణ్ సైతం కీలక వ్యాఖలు చేశారు. ఈ పరిణామంపై కేటీఆర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా కాస్తా ఘాటుగా స్పందించారు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పైవిధంగా స్పందించారు. మరోవైపు తన క్వాష్ పిటిషన్ తెలంగాణ హైకోర్టు కొట్టి వేయండంతో.. సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయించారు. ఈ కేసు బుధవారం లేకుంటే గురువారం కోర్టు పరిశీలించే అవకాశముందని సమాచారం.

## సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థలో 65 ఐటి, ఇద్దరు పీఆర్ఓల పోస్టుల భర్తీకి ధరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, జనవరి 7, నవభూమి ప్రతినిధి-** తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 65 ఐ.టి. ఇన్స్ట్రక్టర్, ఇద్దరు పీఆర్ఓ పోస్టులను భర్తీ చేయడానికి నేటి నుండి ఈనెల 10 వతేదీ వరకు దరకాస్తులను ఆహ్వానిస్తున్నట్టు గురుకుల విద్యాలయాల సంస్థ ప్రకటించింది. ఐ.టి. ఇన్స్ట్రక్టర్లకు ఎంటెక్, బీటెక్, ఎంసీఏలలో కంప్యూటర్స్ పూర్తి చేసిన వారు, పీఆర్ఓ పోస్టులకు జర్నలిజంలో డిగ్రీ పూర్తి చేసి కనీసం పది సంవత్సరాల అనుభవం ఉన్నవారు దరకాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ పోస్టులకు ఆసక్తి చూపే అభ్యర్థులు ఈనెల 10 వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా మాసబ్ ట్యాంక్‌లోని దేశోద్ధారక భవన్ తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ప్రధాన కార్యాలయంలో దరకాస్తుఫారాలను పొంది అప్లై చేయాలని, మరిన్ని వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సంస్థ నేడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘనంగా స్వాగతం

**హైదరాబాద్, జనవరి 7, నవభూమి ప్రతినిధి-** ఎర్రుపాలెం మండలం పెగళ్ళపాడు గ్రామానికి చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు, గ్రామస్తులు పెగళ్ళపాడు గ్రామంలో 8.80 లక్షల రూపాయలతో నిర్మాణం చేయనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భారీ గజమాలతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఘనంగా సన్మానం చేసిన పెగళ్లపాడు గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు. పెగలపాడు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జగ్జీవన్ రావుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పెగళ్లపాడు గ్రామంలో అనారోగ్యానికి గురైన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉద్దాన్ సాహెబ్ ను పరామర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.

## డబుల్ బెడ్ రూమ్ సముదాయాలలో మౌలిక వసతులను త్వరలోనే పూర్తిచేస్తాం

### ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద దుండిగల్ మున్సిపాలిటీ కి చెందిన దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయ లబ్ధిదారులు కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల వద్ద విద్యుత్ సౌకర్యంతో మౌలిక వసతులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో గల డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల వద్ద ఇప్పటికే అనేక ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనతోపాటు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేశామని, త్వరలోనే దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద కూడా మౌలిక వసతులను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, గోపాల్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు శ్రీనివాస్ గౌడ్, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు





## ఏసీబీ, ఈడీ అధికారులకు కేటీఆర్ సహకరించి

# తన నిజాయతీ నిరూపించుకోవాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- విచారణ తప్పించుకునేందుకు కేటీఆర్ డ్రామాలాడుతున్నాడు
- ఈ ఫార్మా రేసుల పేరిట ప్రజా దనం వృధా చేశారు

**కూకట్‌పల్లి, జనవరి 07, (నవభూమి ప్రతినిధి) :** ఏసీబీ, ఈడీ అధికారులకు కేటీఆర్ సహకరించి తన నిజాయతీ నిరూపించుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మంగళవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఫార్ములా రేసులో ప్రజా ధనం పణంగా పెట్టి కోట్లు దోచుకున్నాడని విమర్శించారు. తెలంగాణ సర్కారు కు ఎఫ్ఈవో లండన్, గ్రీన్ కో మధ్య త్రై పాక్షిక ఒప్పందం 2002 లో జరిగిందని.. అందులో భాగంగా బిఆర్ఎస్ కు గ్రీన్ కో అనుబంధ సంస్థల నుంచి రూ. 49 కోట్లు అదే ఏడాదిలో వచ్చాయని అన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్ల రూపంలో దేశంలో అత్యధికంగా వసూలుకు పాల్పడిన పార్టీ ఏదన్న ఉంది అంటే అది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజల సొమ్ము ను దుర్వినియోగం చేసి, అహంకారంగా మాట్లాడిన కేటీఆర్.. ఇప్పటికైనా నిజం ఒప్పుకోవాలన్నారు. అత్యధికంగా ఎలక్ట్రోరల్ బాండ్ల, ఫండ్ రూపంలో వసూలు చేసిన పార్టీ దేశంలో ధనిక ప్రాంతీయ పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. రూ. 55 కోట్లు అక్రమంగా విదేశీ కంపెనీకి పంపిస్తే .. దానిపై ఈడీ విచారణకు పిలిచిందన్నారు. నాడు తొడకొట్టి సవాలు చేసిన కేటీర్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని హేళన చేశారు. విచారణ తప్పించుకునేందుకు దొంగ సాకులు వెతుక్కుంటూ..లాయర్ ఉంటేనే వస్తానంటూ రామారావు పారిపోయాడని విమర్శించారు. ఫార్ములా ఈ రేస్ కు సంబంధించి ప్రభుత్వం పెట్టిన కేసులో




ఏముంది లొట్టపీస్ అంటూ ప్రగల్బాలు పలికిన కేటీఆర్... ఏసీబీ విచారణకు ఎందుకు భయపడుతున్నారని నిలేశారు. ఈ ఒప్పందానికి ఎలాంటి చట్టబద్ధత లేదని.. అనుమతి లేని ఒప్పందంతో పాటు ఫార్ములా రేస్ జరగక ముందే.. ఆ కంపెనీకి హెచ్ఎండీఏ అడ్వాన్సులు ఎందుకు ముట్టజెప్పిందని ప్రశ్నించారు. కేటీఆర్ ఆదేశాలతో గత ఏడాది (2023 అక్టోబర్ లో) హెచ్ఎండీఏ రూ. 55కోట్లు ఆ కంపెనీకి అడ్వాన్సులు చెల్లింపులు చేసిందన్నారు. ఈ చెల్లింపులకు రాష్ట్ర ప్రభుత్వం, కేబినెట్, ముఖ్యమంత్రి, మంత్రుల నుంచి గాని ఎలాంటి ఆమోదాలు లేవన్నారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందన్నారు. కోడ్ ఉన్నపుడు అడ్వాన్సు చెల్లింపులు చేయటం, చాటు మాటూగా రూ.55 కోట్లు ముట్ట జెప్పడం వెనుక కేటీఆర్ కీలక పాత్ర పోషించినట్లు స్పష్టమౌతుంది అన్నారు. డిసెంబర్ లో కొత్త ప్రభుత్వం రాగానే ఆ రేసు నిర్వహణను రద్దు చేసిందని, రూ.55 కోట్ల అడ్వాన్సులు తిరిగి ఇచ్చేఎందుకు ఫార్ములా రేస్ కంపనీ నిరాకరించిందని గుర్తు చేశారు. అవి ఎలా చెల్లించారు, ఎవరు చెల్లించారని ఆరా తీయటంతో డొంకంతా కదిలిందన్నారు. ఏసీబీ ముందు హాజరు కావాలని కేటీర్ ని కోరగా...హాజరు కాకుండా డ్రామాలు చేశారని, తన నటన విశ్వరూపాన్ని ప్రదర్శించి మహా నటుటుడుగా నిరూపించుకున్నారని ఎద్దేవా చేసారు. ఏసీబీ దగ్గరేమో లాయర్ లేకుంటే రానంటూ ఓ డ్రామా.. ఈడీ దగ్గరేమో విచారణకు రాలేనంటూ ఓ డ్రామా ఆడుతున్నాడని, తప్పు చేయకుంటే ఈ డ్రామాలన్నీ ఎందుకని ప్రశ్నించారు.

## కమలమ్మ కాలనీలో ప్రజల సమస్యలను

# పరిష్కరించాలని కార్పొరేటర్‌కు కాలనీవాసుల వినతి

- సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్

**కూకట్‌పల్లి, జనవరి 07, (నవభూమి ప్రతినిధి) :** ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని కమ్మలమ్మ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసులు మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక నిత్యం డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతూ, దుర్వాసన వెదజల్లుతుందని, దీంతో దోమల బెడద ఎక్కువ అయి డెంగు, మలేరియా వ్యాధులు వ్యాపించి కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. వెంటనే తగు చర్యలు చేపట్టి నూతన రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థను నిర్మించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి నూతన రోడ్డు,



డ్రైనేజ్ వ్యవస్థను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజు పటేల్, వైస్ ప్రెసిడెంట్ డేవిడ్, గంగాధర్ వెంకటేష్, వెంకటేశ్వర్లు, ప్రకాష్, నగేష్, బాబు స్వామి, అజాం, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అల్వాల్ అభివృద్ధికి కృషి

**అల్వాల్, నవభూమి ప్రతినిధి , జనవరి 7:** అల్వాల్ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని అల్వాల్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి చెప్పారు. శ్రీ బేకరీ వద్ద ప్రారంభమైన పనులను మంగళవారం ఆయన కార్యకర్తలతో కలిసి సందర్శించారు. 134 డివిజన్ లో సిసి రోడ్లు గతంలో మైనంపల్లి హనుమంతరావు ఆయాంలో 70 లక్షలు సాంక్షన్. అయినది శ్రీ బేకరీ వెనకాల ఉన్న శ్రీనివాస్ నగర్ కాలనీలో అంతర్గత రోడ్లకు మైనంపల్లి హనుమంతరావు వచ్చి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిచారు. కానీ ఎన్నికల కోడ్ పనులు ప్రారంభం కాలేదు కాంట్రాక్టు డిలేవాళ్ళు కూడా పనులన్నీ కూడా పెండింగ్ ఉన్నాయి ప్రస్తుతం ఆ పనులన్నీ కూడా మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు ప్రారంభమైయినాయని ప్రస్తుతము ఆ పనులన్నీ కూడా ప్రారంభించబడ్డాయని వివరించారు. అవసరమైన కాలనీలో లేవల్స్ కూడా పూర్తిగా చెక్ చేసుకోమని మైనంపల్లి హనుమంతరావు ఆదేశించడం వల్ల మరి మేము అందరం కూడా మన సర్కిల్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి మరి మాజీ కౌన్సిలర్ సూర్య కిరణ్ రాజసింహారెడ్డి నాగేశ్వరరావు కేబుల్ శేఖర్ మరి కాలనీ సెక్రటరీ బలవంత రెడ్డి ప్రవీణ్ కుమార్ అందరూ మన నాయకులు అందరు కూడా కాలనీ సభ్యులు అంతా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కూడా రావడం జరిగింది ఇప్పుడు రోడ్ వర్క్ స్టార్ట్ అయింది నాణ్యతతో రోడ్స్




వేయాలని ఈరోజు కాంట్రాక్టర్ కి చెప్పడం జరిగింది. ఎంకే నరేష్. రాచ సదానందం. 134 డివిజన్ కన్వీనర్ విజయ్ కుమార్ ,కో కన్వీనర్ బలవంత్ రెడ్డి నరేందర్ రెడ్డి. పూర్ణచందర్రావు మల్లారెడ్డి, సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కాలనీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మెట్రో రైల్లో ప్రయాణించే ప్రయాణికులకు హెల్త్ ప్యాకేజీ ప్రకటించిన ఓమ్ని హాస్పిటల్స్ యాజమాన్యం




**కూకట్‌పల్లి, జనవరి 7, నవభూమి ప్రతినిధి:** హైదరాబాద్ మెట్రో రైల్లో ప్రయాణించే ప్రయాణికులకు ఓమ్ని హాస్పిటల్స్ యాజమాన్యం శుభవార్త చెప్పింది. మెట్రో రైలు లో ప్రయాణించే వారికి 399 రూపాయలతో కూడిన ఈసీజీ, చెస్ట్ ఎక్స్ రే, సి.బి.పి, ఆర్.బి.ఎస్ డాక్టర్ కన్సల్టెంట్ తో కూడిన హెల్త్ ప్యాకేజీ ను అందిస్తున్నట్లు ఇన్ కార్న్ సంస్థ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి వెల్లడించారు. ఇకనుండి కూకట్ పల్లి మెట్రో స్టేషన్ కు సంబంధించి ఓమ్ని హాస్పిటల్స్ కూకట్ పల్లిగా నామకరణం చేస్తున్నట్లు మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ కెవిబి రెడ్డి తెలిపారు. మంగళవారం కూకట్ పల్లి నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెట్రో రైల్ సంస్థలో పనిచేసే ప్రతి ఒక్కరికి తమ ఆసుపత్రి తరపున మెడికల్ ఎమర్జెన్సీ టైంలో చేయాల్సిన పనుల పైన ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహిస్తామని అన్నారు. ఈ రోజు నుండి మెట్రో సంస్థతో ప్రయాణికులకు సేవలు అందించే కార్యక్రమంలో తాము కూడా ఒక భాగంగా నిలిచినందుకు ఎంతో సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెట్రో రైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధీర్, చీఫ్ స్టాటజీ ఆఫీసర్ మురళి, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ లోకేష్ ,ఓమ్ని గ్రూప్ డైరెక్టర్ పూర్ణిమ రెడ్డి, ఓమ్ని హాస్పిటల్ సీఈవో దుర్గేష్ శివ, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ అంకిత్ షా, యూనిట్ హెడ్ మెడికల్ సూపర్డెంట్ వారీస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ప్రజాపితా బ్రహ్మాకుమారి ఈశ్వరియ విశ్వవిద్యాలయం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ప్రజాపిత బ్రహ్మాకుమారి ఈశ్వరి విశ్వవిద్యాలయం షాపూర్ నగర్ శాఖ వారి ఆధ్వర్యంలో రూపొందించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజయోగిని బికే. జ్యోతి , రాజయోగిని బికే మాధవి, రాజయోగిని బికే మంజుల, బికె. నరేందర్ పాల్గొన్నారు

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ఇల్లెందు టౌన్ జనవరి 7 నవభూమి ప్రతినిధి:** ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు ఇల్లందు మండలంలోని పలు గ్రామాల నుండి ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఇల్లెందు మండల పరిషత్ మాజీ మండల ఉపాధ్యక్షులు మండల రాము, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, సుదిమల్ల మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, మాజీ ఎంపీటీసీలు పూనెం సురేందర్, కాంగ్రెస్ పార్టీ ఇల్లందు మండల ప్రెసిడెంట్ పులి సైదులు, ప్రసన్నకుమార్ యాదవ్ తాటి రాంబాబు, మాజీ సర్పంచ్ రాగబోయిన గూడెం మాజీ సర్పంచ్ రాము, మాజీ ఎంపీటీసీ బియ్యని సుధాకర్ తదితరులు ముఖ్యమంత్రి సహాయ నిధి సిఎంఆర్ఎఫ్ అత్యవసర పరిస్థితులు.

## అర్హులైన వారందరికి ఇందిరమ్మ ఇండ్ల ఇప్పించేలా చర్యలు తీసుకోవాలి

- వివేకానంద నగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు





**కూకట్‌పల్లి, జనవరి 07, (నవభూమి ప్రతినిధి) :** ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారందరికి ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు అధికారులకు సూచించారు. మంగళవారం వివేకానంద నగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ, రామకృష్ణ నగర్ లలో వివిధ విభాగాలకు చెందిన అధికారులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి, రంగారావు లు కలసి పాదయాత్ర చేసి ఇందిరమ్మ ఇండ్లు సర్వే, శానిటేషన్, శివరేజ్, ఎలక్ట్రికల్, పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రజా పాలన లో ఇందిరమ్మ ఇండ్లు పథకానికి దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు ఇప్పుడు సర్వే చేసే డేటాలో చాలావరకు లేవని అన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. అదేవిధంగా వాటర్ వాల్ దగ్గర లీకేజ్ అవుతుందని..వీలైనంత తొందరగా మరమ్మత్తులు చేయించాలని అధికారులను ఆదేశించారు. సింగల్ ఫేస్ లైన్లో కొన్ని వీధులలో లేవని అక్కడ త్రీఫేస్ లైన్లు మార్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి సి ఓ పాపా గౌడ్, విద్యుత్ ఎఈ పీరు నాయక్, జలమండలి మేనేజర్ ప్రియాంక, కాలనీల సభ్యులు అల్వాల్ గిరిబాబు, మాచర్ల భద్రయ్య, లింగయ్య, కృష్ణ, మల్లేష్ ,మధు, ప్రవీణ్, జగదీష్ గౌడ్, కిరణ్, రవి, నవీన్, రవీందర్ రావు, మోహన్ చారి, జగదీష్, మాధవి రెడ్డి, శైలజ, తదితరులు పాల్గొన్నారు

## కమిషనర్ సాబ్ పట్టించుకోరా.. ?

- అక్రమ నిర్మాణాలు @ నాగారం
- చేయి తడిపితే చాలు అంతా సక్రమమే చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు
- పెట్రేగిపోతున్న నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులు
- సత్యనారాయణ కాలనీ మెయిన్ రోడ్డు, రాంపల్లి దాయారలలో అక్రమ నిర్మాణాలు
- నాగారంలో పర్మిషన్ లేని నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు వచ్చినా చర్యలు శూన్యం









**నాగారం, జనవరి 07, (నవభూమి న్యూస్):** అక్రమ నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. నిబంధనలు అతిక్రమించి నిర్మిస్తే నోటీసులు ఇచ్చి కూల్ చేస్తాను అని అంతరంగం. నిత్యం చెప్పే మాట కానీ ఆ మాటలకు, చేతల వరకు రావడం లేదు? మామూలు అందితే చాలు.. అక్రమమైన సక్రమం అయిపోతాయి. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడ్డ నాగారం మున్సిపాలిటీలో జోరుగా అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. మున్సిపల్ శాఖ సీఎం రేవంత్ రెడ్డి వద్దనే ఉన్నప్పటికీ నాగారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు లెక్క చేయకపోవడం గమనార్హం. ముఖ్యంగా సిడిఎంఏ కమిషనర్ టౌన్ ప్లానింగ్ విభాగం పై దృష్టి సారించకపోవడంతో నాగారం టౌన్ ప్లానింగ్ అధికారులు ఆడిందే ఆట.. పాడిందే పాట.. అన్నచందంగా తయారయింది. కింది స్థాయిలో ఏం జరుగుతుందో ? అనేది సిడిఎంఏ కమిషనర్ కు తెలియడం లేదా.. ? ఇక నాగారం కమిషనర్ పై కూడా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాంతో అవినీతికి అలవాటు పడ్డ టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణదారుల నుంచి లక్షల్లో వసూలు చేస్తూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. నాగారం మున్సిపాలిటీ పరిధిలో రాంపల్లి వెళ్లే మెయిన్ రోడ్ నేతాజీ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు ఎలాంటి అనుమతులు లేకుండా మూడు అంతస్తుల కమర్షియల్ నిర్మాణం పనులు చక చక సాగుతున్నాయి.

అలాగే నాగారం మున్సిపల్ పరిధిలోని రాంపల్లి దయారా గ్రామంలోని మెయిన్ రోడ్డు లో ఏలాంటి అనుమతులు లేకుండా ఏకంగా ఫామ్ హౌస్ లో అనుమతులకు మించి స్విమ్మింగ్ పూల్ ను నిర్మించడం అక్రమాలకు నెలవు. ఈ అక్రమ నిర్మాణాలపై పలుమార్లు కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోకపోవడం పలు అనుమానాలకు తావుతీస్తున్నది. ఏదేమైనా సిడిఎంఏ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించి అవినీతి, అక్రమాలను ప్రోత్సహిస్తున్న నాగారం మున్సిపల్ కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సీసీ రోడ్ పనులను పరిశీలించిన డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు





**కుత్బుల్లాపూర్ -జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 20వ డివిజన్ రాజీవ్ గాంధీ నగర్ లో కేకేఎం ఫేస్-1 నుంచి ఫేస్-5 వరకు రూ:1కోటి 20లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్ పనులను డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గారు, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, కాసాని సుధాకర్, గాజుల సుజాత, కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి జ్యోతి సతీష్, మునిసిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ నాణ్యతలో రాజీ లేదని,సీసీ రోడ్లు నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలని కాంట్రాక్టర్ అధికారులను ఆదేశించారు, అవక తవకలు జరిగితే సహించేది లేదని స్పష్టంగా కాంట్రాక్టర్కు చెప్పారు. ఈ కార్యక్రమం నాయకులు, మునిసిపల్ అధికారులు డీఈ వసంత, దాసయ్య, ఏఈ ప్రవీణ్, ఇంజినర్ శివ, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రసాద్, సత్యం వ్యాలీ, సత్యం హైట్స్ ,జయ దీపిక అపార్ట్మెంట్ స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు

# లోతుకుంటలోని రాజు వీకర్ సెక్షన్ కాలనీ సమస్యలు పరిష్కరిస్తాం

## కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి

**అల్వాల్, నవభూమి ప్రతినిధి, జనవరి 7:** అల్వాల్ డివిజన్ పరిధిలోని లోతుకుంట రాజు వీకర్ సెక్షన్ కాలనీలో సమస్యలు పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తున్నామని స్థానిక కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. మంగళవారం అమే అధికారులు స్థానికులతో కలిసి బస్తీలో పర్యటన సమస్యలు తెలుసుకున్నారు. ప్రధానంగా కాలనీలో విద్యుత్ స్తంభాలు వంగిపోవటం, విద్యుత్ వైర్లు కిందకు వేలాడ టం ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కాలనీవాసులు ఆమె తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఏ ఈ సమయ్య , సాజీద్ , ప్రేమ్ , యాదగిరి , రెహ్మత్ ఖాన్ , ఆరిఫ్ , హరీష్ , నవీన్ , బాబు లు పాల్గొన్నారు





## హైదరాబాదులో గాంధీ భవన్, బిజెపి కార్యాలయాలపై జరిగిన

# దాడులపై స్పందించిన డిప్యూటీ సీఎం

- హైదరాబాదులో గాంధీ భవన్, బిజెపి కార్యాలయాలపై జరిగిన దాడులపై ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్, జనవరి 7, నవభూమి ప్రతినిధి-** హైందవ సంస్కృతి, భారతీయ సంస్కృతి గురించి బాగా గొప్పలు మాట్లాడే బిజెపి నాయకులు మాజీ పార్లమెంటు సభ్యులు, ఢిల్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న రమేష్ బిదోరి గౌరవ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీపైన అనుచిత వ్యాఖ్యలు చేస్తూ మాట్లాడిన మాటలను భారతదేశంలో స్త్రీల పైన గౌరవం ఉన్న ప్రతి ఒక్కరు ఖండించాలి. బిజెపి కార్యాలయం, గాంధీభవన్ పై జరిగిన దాడులను ఉపేక్షించం. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ను పటిష్టంగా అమలు చేస్తాం ఎవరు ఎవరిపై దాడులు చేసినా చట్టం తన పని తాను చేసుకుపోతుంది అసెంబ్లీలో కూడా ఇదే విషయాన్ని చెప్పాం. బిజెపి కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిని ఉప ముఖ్యమంత్రిగా నేను, పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ ఖండించారు బిజెపి కార్యాలయంపై యువజన కాంగ్రెస్ నాయకులు కొంతమంది దాడి చేసిన విషయం పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా తెలియదు వారితో నేను ఇప్పుడే ఫోన్ లో మాట్లాడాను. కొంతమంది బిజెపి నాయకులు దాడి గురించి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు ముందుగా మీ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పండి. సంస్కృతి, సంస్కారం నేర్పండి. ప్రియాంక గాంధీ గారి పట్ల చేసిన అనుచిత వ్యాఖ్యలపై బిజెపి కేంద్ర నాయకత్వం దేశానికి క్షమాపణ చెప్పాలి. దేశ సంస్కృతిని దిగజార్చే పరిస్థితి తెచ్చినందుకు బిజెపి నాయకులు సిగ్గుపడాలి. దేశం కోసం ప్రాణాలర్పించిన ఇందిరా, రాజీవ్ గాంధీ కుటుంబ సభ్యురాలు ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను దేశం పైన ప్రేమ, అభిమానం, స్త్రీల పైన గౌరవం ఉన్నవారు జీర్ణించుకోలేకపోతున్నారు ప్రియాంక గాంధీ గారి పట్ల బీజేపీ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలను రెండు రోజులుగా కేంద్ర నాయకత్వం ఖండించకపోవడం విచారకరం. ప్రియాంక గాంధీ పై బిజెపి నాయకుడు చేసిన వ్యాఖ్యలను జీర్ణించుకోలేక తాత్కాలిక ఆవేశంతో కొంతమంది యువజన కాంగ్రెస్ నాయకులు బిజెపి కార్యాలయం పైన దాడి చేయడాన్ని ఖండిస్తున్నాను. ఈ ఘటనను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఖండించారు. రాజకీయ పార్టీల కార్యాలయం పై దాడులు చేయడం గాంధీ సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న కాంగ్రెస్ పార్టీ సంస్కృతి కాదు. అహింసా, గాంధేయ మార్గంలో ఎదుటివారి తప్పులను ఎత్తిచూపుతో ప్రజాస్వామ్యంగా ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టడమే తప్ప భౌతిక దాడులను కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎప్పుడు ప్రోత్సహించదు భారత రాజ్యాంగం కల్పించిన భావ స్వేచ్ఛ హక్కును వినియోగించుకొని తమ భావాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలి. రాజకీయ పార్టీల కార్యాలయాలపై దాడులు చేయడాన్ని ఖండిస్తున్నాం. ఇటువంటి చర్యలకు ఏ పార్టీ కూడా పాల్పొడొద్దు. గౌరవ పార్లమెంట్ సభ్యురాలు కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ గారిపై మాజీ ఎంపీ, బిజెపి నాయకులు రమేష్ బిదోరి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించకుండా బిజెపి నాయకత్వం కండ్లు మూసుకొని నిద్ర పోతుందా? రెండు రోజులు అవుతున్న ఎందుకు ఖండించలేదు? బిజెపి కేంద్ర నాయకత్వం ఇప్పటికే స్పందించి రమేష్ బిదోరిని సస్పెండ్ చేసి ఉండాల్సింది. కనీసం స్పందించ లేదు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని ప్రోత్సహించేలా బిజెపి కేంద్ర నాయకత్వం గాలికి వదిలేయడం తగదు

## మహిళలలో దాగి ఉన్న

# సృజనాత్మకతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు

- కేపీహెచ్‌బీ కాలనీ సిఐ వెంకటేశ్వర్లు
- రమ్య గ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రమ్యా గ్రౌండులో ముత్యాల ముగ్గుల పోటీలు
- భావితరాలకు ముగ్గులను పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ముగ్గురు పోటీలు ఏర్పాటు
- పలువురి విజేతలకు నగదు బహుమతి ప్రధానం



**కూకట్ పల్లి, జనవరి 07, (నవభూమి ప్రతినిధి) :** మహిళలలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు ముగ్గుల పోటీలు ఎంతగానో దోహద పడుతాయని కేపీహెచ్ బీ కాలనీ సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని రమ్య గ్రౌండ్ శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేపీహెచ్ బీ 3వ ఫేసు రమ్యా గ్రౌండులో ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నిర్వావాహకులు కట్ట నరసింహారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జడ్జిలు గా కూకట్ పల్లి శ్రీ సాయి నగర్ డాక్టర్ కేకేఆర్ ఎస్ గౌతమి స్కూల్ ప్రిన్సిపాల్ శ్వేతా పాతూరి, విజయ నగర్ కాలనీ మల్లేపల్లి గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ ప్రిన్సిపాల్ శైలజ లు వ్యవహరించారు. అనంతరం విజేతలుగా నిలిచిన మొదటి బహుమతి రూ.5 వేలు, 2వ బహుమతి రూ.4 వేలు, 3వ బహుమతి రూ.3 వేలు, 4వ బహుమతి రూ.2 వేలు, 5వ బహుమతి వెయ్యి రూపాయల చొప్పున నగదు బహుమతులతో పాటు ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టా నరసింగరావు మాట్లాడుతూ.. భావితరాలకు ముగ్గులను పరిచయం చేయాలన్న ఉద్దేశంతో ఈ ముగ్గురు పోటీలను ఏర్పాటు చేశామన్నారు. ఈ ముగ్గుల పోటీలలో 68 మంది మహిళలు పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శివశక్తి కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు రమ్యా గ్రౌండ్ మిత్రబృందం సభ్యులు, స్పాన్సర్లు కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

# జనహృదయ నేత, సంక్షేమ ప్రదాతకి శుభాకాంక్షల వెల్లువ





**కుత్బుల్లాపూర్ - జనవరి :(7 నవభూమి ప్రతినిధి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు కుత్బుల్లాపూర్ సంక్షేమ ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయడంతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్, జనవరి 07,** నవభూమి ప్రతినిధి- రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాల పై ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో సమాచార శాఖ క్షేత్ర స్థాయి ఉద్యోగుల కు నూతన టెక్నాలజీతో కూడిన ఫోటో కెమెరాలను మంత్రి అందచేశారు. రాష్ట్రంలో జిల్లా, క్షేత్ర స్థాయి సిబ్బందికి నూతన కెమెరాలను అందచేయడం వలన ఎప్పటికప్పుడు కార్యక్రమ ఫోటో వార్తలు మీడియాకు సులువుగా అందించవచ్చునని కమిషనర్ డాక్టర్ హరీష్ తెలిపారు. అన్ని జిల్లా కార్యాలయాలకు, డివిజన్ స్థాయి సిబ్బందికి ఫోటో కెమెరాలను అందచేస్తున్నట్లు ఆయన తెలిపారు. నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ ఫోటో కెమెరాలు సిబ్బందికి ప్రయోజనకరంగా ఉంటాయని కమీషనర్ పేరొన్నారు. క్షేత్ర స్థాయిలో రాష్ట్ర మంత్రులు,పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పాల్గొనే ప్రతి కార్యక్రమంలో సమాచార శాఖ సిబ్బంది విరివిగా పాల్గొంటు ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పిస్తున్నారని కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార శాఖ కమీషనర్ డా.హరీష్, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్ ఇతర అధికారులు పాల్గొన్నారు

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ప్రొఫసర్ గుజ్జుల రమ్యా



**కూకట్ పల్లి, జనవరి 07, (నవభూమి ప్రతినిధి) :** ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రి బాయి పూలే 194 వ జయంతి సందర్భంగా గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ రవీంద్రభారతి లో నిర్వహించిన వివిధ రంగాల మహిళలకి అవార్డుల ప్రధానోత్సవం చేశారు. అందులో బాగంగా బాచుపల్లి వివిఎన్ఆర్ విజేట్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ గుజ్జుల రమ్యా కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.

# ఉద్యమ కళాకారులకు అండగా ఉంటా: మందకృష్ణ మాదిగ

- ■ లక్ష డప్పులు వేల గొంతుల సభకు కళాకారుల పూర్తి మద్దతు : అనుముజు వెంకటేష్
- ■ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలి : దరువు అంజన్న
- ■ లక్ష డప్పులు వేల గొంతులై కదులుతాం : నకరికంటి కిరణ్





**కుత్బుల్లాపూర్ - జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ అమలుకై చేపట్టిన లక్ష డప్పులు - వేల గొంతులు మహా ప్రదర్శనకు తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల పూర్తి మద్దతు ఉంటుందని కౌలు కళాకారులు హామీ ఇచ్చారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన లక్షల డప్పులు - వేల గొంతులు మద్దతు సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా మాదిగ మాది ఉపకులాల గురించి జరుగుతున్న పోరాటం చివరి దశకు వచ్చిందని, కమిటీలన్ని అనుకూలంగా ఉన్న, సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన కానీ సోదరులు అడ్డుపడడం పద్ధతి కాదని సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మాదిగ జాతి చేస్తున్న ఈ ఉద్యమానికి కళాకారులు మద్దతు తెలుపడంహర్శించదగ్గ విషయమని అన్నారు,గత పది సంవత్సరాలుగా అనుమొజు వెంకటేష్ ఆధ్వర్యంలో సుదీర్ఘంగా చేస్తున్న కళాకారుల ఉద్యమానికి నా మద్దతు పూర్తిగా ఉంటుందని మందకృష్ణ మాదిగ మద్దతు తెలియజేశారు, కళాకారుల హక్కుల సాధనకై ఉద్యోగాలు వచ్చేలా నేను సీఎంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు, ఉద్యమం అన్నప్పుడు చాలా రకాల పరిణామాలు ఉంటాయని వాటిని సర్దుకొని ముందుకు నడవాలని ఆయన హితువు పలికారు. కృష్ణన్న చేస్తున్న ఉద్యమానికి కళాకారుల మద్దతుమాదిగ,మాదిగ ఉప కులాల హక్కుల సాధనకై చేస్తూన్న ఉద్యమానికి కళాకారుల పూర్తి మద్దత్తు ఉంటుందని, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత అనువోజు వెంకటేశం అన్నారు. నిరుద్యోగ కళాకారులకు ఉద్యమానికి మంద కృష్ణ మద్దతూ ఉండాలని కోరారు.మందకృష్ణ ఒక వ్యక్తి కాదు, అయన ఒక శక్తిమందకృష్ణ అన్న చేస్తున్న ఉద్యమం, ఏబీసీడీ వర్గీకరణ నూటికి నూరుపాళ్ళు ప్రజాస్వామీకమని, కనుక తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా అమలు చేయాలన్నారు. గత తెరాస ప్రభుత్వం కళాకారులకు అన్యాయం చేసిందని, కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులకు చేయాలన్నారు.లక్ష డప్పులు వేల గొంతులై సాగుతాంఅణగారిన వర్గాల అభ్యున్నతికై కొనసాగుతున్న ఈ మహెూద్యమానికి కృష్ణన్న వెంబడి సాగుతామణి, మా కళాకారుల ఉద్యమానికి మద్దత్తు ఇస్తున్నందుకు ధన్యవాదములు అని తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర నేత నకిరకంటి కిరణ్ అన్నారుఈ కార్యక్రమంలో డా. పృథ్వీరాజ్ యాదవ్, వెంకటేష్ నేత, దండోరా కళా మండలి రాష్ట్ర అధ్యక్షులు యన్. వై అశోక్,అంతడుపుల నాగరాజు, మిట్టపల్లి సురేందర్, దరువు ఎల్లన్న, నలిగంటి శరత్, పాటమ్మ రాంబాబు, మాట్లా తిరుపతి, చంద్రశేఖర్, మురళి, కళాకారుల సంఘం నేతలు, గణేష్, చిరంజీవి, సైదులు, రాచకొండ రమేష్, రమా, ఫకృద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూ హెచ్‌లో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

- ■ కార్యక్రమానికి హాజరైన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, పలువురు మహిళా డైరెక్టర్లు,
- ■ యూనివర్సిటీలో మహిళా ఉపాధ్యాయులు వివిధ విభాగాల్లో కృషి చేస్తుండటం గర్వకారణం
- ■ పదవీ విరమణ చేసిన పలువురి ప్రొఫెసర్‌లకు ఘన సన్మానం చేసిన వర్సిటీ యాజమాన్యం









**కూకట్‌పల్లి, జనవరి 07,(నవభూమి ప్రతినిధి) :** ప్రముఖ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకుని మంగళవారం జేఎన్టీయూ హెచ్ లో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోల్డెన్ జూబ్లీ హాల్లో మహిళా ఆచార్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ హెచ్ ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, మహిళా డైరెక్టర్లు, ప్రొఫెసర్ మాధవి కుమారి పాల్గొని సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇన్‌చార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. బాలకిష్టా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షదాయకమన్నారు. యూనివర్సిటీలో మహిళా ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించడమే కాకుండా రీసెర్చ్ లోను వివిధ విభాగాల్లో కృషి చేస్తుండటం గర్వకారణం అన్నారు. సావిత్రి బాయి పూలే సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల యూనివర్సిటీ తరపున హర్షం వ్యక్తం చేశారు. ఆడది అభాలే కాదు సభల అనే నినాదం మా యూనివర్సిటీలో మహిళా ఉపాధ్యాయుల కృషికి సరిగ్గా అనువైనదని పలువురు ప్రొఫెసర్లు అభిప్రాయపడ్డారు. అనంతరం సివిల్ రిటైర్డ్ ప్రొఫెసర్ కృష్ణ నివేదిత, రిటైర్డ్ గణిత ప్రొఫెసర్ షహనాజ్ బత్తుల ను యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. కె. వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ మాధవి కుమారి, డైరెక్టర్ ఫర్ డివిజన్ వాసుమతి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శోభారాణి లు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ టి. మాధవి కుమారి, డాక్టర్ వసుమతి, డాక్టర్ సుష్మా, డాక్టర్ ఇందిరా రాణి లతో పాటు రిటైర్డ్ ప్రొఫెసర్లు, సీనియర్ ప్రొఫెసర్లు, మహిళా అధికారులు, మహిళా ఆచార్యులు పలువురు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతమైన జర్నలిజం వైపుగా ఐడి టీవీ అడుగులు వేయాలి

## ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్– జనవరి 7:(నవభూమిప్రతినిధి)** గాజులరామారం డివిజన్ బాలయ్య నగర్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఐడి టీవీ ఛానల్ కుత్బుల్లాపూర్ నియోజకవరర్గ కార్యాలయాన్ని కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ మాట్లాడుతూ నిస్పక్షమైన వార్తలతో ప్రజా సమస్యలను ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు చేరవేయడంలో ఐడిటీవీ బాధ్యతాయుతమైన జర్నలిజం వైపుగా అడుగులు వేస్తుందని ఆశిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరిషే శ్రీనివాస్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం ఖాన్, బాలయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగేష్, మహిళా అధ్యక్షురాలు పార్వతి, సీనియర్ జర్నలిస్ట్ ఆస్కానీ మారుతి సాగర్, ఐడి టీవీ చైర్మన్ అంజి బాబు యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు వెంటనే డబుల్ బెడ్ రూంలు కేటాయించాలి

## ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్ - జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** అర్హులైన పేదలకు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని అర్హులైన పేద కార్మికులకు వెంటనే డబుల్ బెదురూమ్లు కేటాయించాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుండి తమవంతు సహాయం చేయాలనీ నిజాంపేట్ కమిషనర్ ఎం.డీషాబీర్ అలీ కి వినతిపత్రం ఏఐటీయూసీ అధ్యక్షులు ఆశీ. యాదయ్య ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది.అనంతరం ఈ విషయం పై ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్లో అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెదురూమ్లు ఇవ్వాలని కానీ ఈ పథకం తప్పు తోవ్వా పడుతుంది అని గుర్తు చేశారు. ఈ పథకం అర్హులైన వారికీ కాకుండా ఆర్థికంగా బాగా వుంది సొంత భవనాలు వున్నవారికి డబుల్ బెదురూమ్లు స్థానికి ప్రజలు చేతున్నారు అని అన్నారు. అలాగే కొంత మంది స్థానిక నాయకులు డబుల్ బెదురూమ్లు ఇస్తాము పేద ప్రజల దెగ్గర డబ్బులు గుంజుతున్నారు అని ప్రజలు అంటున్నారు అని అన్నారు. అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దు అని అన్నారు. కనుక వెంటనే అర్హులైన వారికీ డబుల్ బెదురూమ్లు ఇవ్వలని లేని పక్షంలో పెద్ద ఎత్తునభూ పోరాటాలు నిర్వహిస్తాము హెచ్చరించారు. ఈ కార్యక్రమంనికి నాయకులు నర్సమ్మ, భాగ్యమ్మ, అమృత, సత్యమ్మ, యాదమ్మ, నాగమ్మ, దుర్గయ్య, గిరి, కృష్ణ, సురేష్, నర్సింహా, మున్సిపల్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ అల్వాల్‌లోని టిమ్స్ ఆస్పత్రి సెప్టెంబర్ కల్లా ప్రజలకు అందుబాటులోకి

■ రాష్ట్ర ఆర్అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







**కంటోన్మెంట్, నవభూమి ప్రతినిధి, జనవరి 7 :** సికింద్రాబాద్అ ల్వాల్ లోని టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం సెప్టెంబర్ కల్లా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం కంటోన్మెంట్ అల్వాల్ టీమ్స్ ఆసుపత్రి నిర్మాణ పనులను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, రోడ్లు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ లు పరిశీలించారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులను పూర్తి చేయాలని ఆ అర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ ఫార్ములా రేసింగ్ కేసులో ఏసీబీ తన పని తాను చేస్తుందని అన్నారు.చట్టానికి ఎవరూ అతీతులు కారని, ఈ ఫార్ములా రేసింగ్ తో పాటు అనేక అంశాలలో గత ప్రభుత్వం అవినీతికి పాల్పడిందన్నారు. గత ప్రభుత్వం అవినీతి ఆరోపణలకు సంబంధించి న్యాయస్థానాలు ఉన్నాయని, అవినీతి ఆరోపణలు నిరూపితమైతే శిక్ష తప్పదని అన్నారు. కిమ్స్ ఆస్పత్రి నిర్మాణం పూర్తయితే సమీప జిల్లాల ప్రజలకు ఎంతో లాభం చేకూరుతుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాదులోని 4 ఆసుపత్రులను త్వరితగతన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఎన్నికల కోడ్ మూలంగా పనులలో కొంత జాప్యం జరిగిందని శరవేగంగా పనులు పూర్తి చేయాలని మంత్రి కోమటి రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నగర అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోని జరిగిందని పెండింగ్లో ఉన్న పనులను త్వరితగా తన పూర్తి చేసి ప్రజలకు సేవ అందించడమే తమ ధ్యేయమని అన్నారు. గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే పెండింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు. గతంలో కుటుంబ పాలన కొనసాగిందని ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో ప్రజా పాలనలో అనేక అభివృద్ధి సంక్షేమాలు ప్రజలకు చేరువయ్యాయని అన్నారు.

# దళిత ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడి చేసిన నిందితులను అరెస్టు చేయండి

■ రాచకొండ సిపికి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆదేశం







**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, జనవరి 7 :** తుక్కుగూడ దళిత ప్రధానోపాధ్యాయులు రాములు పై దాడి చెసిన నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య రాచకొండ పోలీస్ కమిషనర్ ను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుక్కుగూడ దళిత ప్రధానోపాధ్యాయులు రాములు పై జరిగిన దాడి పై మంగళవారంనాడు తుక్కుగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో విచారణ జరిపారు.దాడికి గురైన ప్రధానోపాధ్యాయులు రాములు ను దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు.స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య రాచకొండ కమిషనర్ సుధీర్ కు ఫొన్ చెసి దళిత ప్రధానొపాధ్యాయుడు రాములు పై దాడి చెసిన నిందితులు ఎంతటి వారైన తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. నిందితులను అరెస్ట్ చెస్తామని తెలిపారు. పొలీస్ కమిషనర్ వెంటనె స్పందించి మహేశ్వరం ఎసిపి లక్ష్మికాంత రెడ్డికి ఫొన్ చెసి నిందితులను అరెస్ట్ చేయాలని అదేశించారు.అయ్యప్ప స్వాముల ముసుగులో జరిగిన దాడి అని పలువురు ఉపాధ్యాయులు కమిషన్ చైర్మన్ కు వివరించారు. లెక్కలు అడిగిన సందర్భంలో అందరి పిల్లలను అడిగినట్లె మాల వెసుకున్న విద్యార్థి ని అడుగుతున్న సమయంలో విద్యార్థి ని లేపె క్రమంలో మొకాలు విపుకు తాకినదని కావాలని ఉద్దేశ్య పూర్వకంగా తాకించలేదని వివరించారు. మూకుమ్మడి గా దాడి చెసి కొట్టి బట్టలు చింపెసి అవమానపర్చారి హత్యాయత్నం చేధారని ఉపాధ్యాయులు అవేదన వ్యక్తం చేశారు.

నిందితుల పై కఠిన చర్యలు తీసుకొవాలని వివిధ ఉపాధ్యాయ, దళిత సంఘాలు డిమాండ్ చెశాయి. మతం ముసుగులో దాడికి పాల్పడ్డ విహెచ్ పి,భజరంగదళ్ దుండగులను కఠినంగా శిక్షించాలని యుటిప్ జిల్లా నాయకులు గొపాల్ నాయక్,బిటిఎఫ్ నాయకులు యాదయ్య,బిటిఎ నాయకులు చైతన్య ,డిబిఎఫ్ నాయకులు పి.శంకర్,పులి కల్పన ,పౌర హక్కుల సంఘం నాయకులు ప్రొఫెసర్ లక్ష్మణ్ లు విన్నవించారు. పాఠశాలలో మతపరమైన కార్యకాలపాలు చెపట్టకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

దాడి సిగ్గుచెటు, ప్రతిఘటించండి. మతం ముసుగులో ఉపాధ్యాయుల పై దాడులు చెయడం సిగ్గుచెటని ఇటువంటి దాడులను సహించేది లేదని దాడులను ప్రతిఘటించాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. అంబేద్కర్ అందించిన ప్రశ్నించె తత్వాన్ని అలవర్చు కొవాలన్నారు. విద్యా

## శంభీపూర్ రాజ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు





**కుత్బుల్లాపూర్ - జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** శంభీపూర్ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ని పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించి నూతన సంవత్సర మరియు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ - జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** నూతన సంవత్సర సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ

**శామీర్‌పేట, జనవరి 07 (నవభూమి ప్రతినిధి) :** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద దాతలు ఘనంగా అన్నదానం నిర్వహించారు. మండల కేంద్రం శామీర్‌పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శామీర్‌పేట మండలం తూంకుంటకు చెందిన నరసింహ కుటుంబ సభ్యులు, శ్రీకాకుళం జిల్లాకు చెందిన లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు, ఆలయం తరపున గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. ప్రతి మంగళవారం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతల కుటుంబాలకు అమ్మవారి కరుణాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని, వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు అమ్మవారిని కోరుకున్నారు.





# హెచ్‌ఎంపివి వైరస్ విషయంలో బెంగ పడవలసిన అవసరం లేదు: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్

■ **డాక్టర్ బి రవీందర్ నాయక్**

**హైదరాబాద్, జనవరి 7, నవభూమి ప్రతినిధి-** హెచ్ఎం పివి వైరస్ విషయంలో బెంగ పడవలసిన అవసరం లేదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ బి రవీందర్ నాయక్ చెప్పారు మంగళవారం నాడు కోటి తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చెన్నై బెంగళూరులో ఇద్దరేసి చొప్పున అహ్మదాబాద్ లో ఒక్కరికి వైరస్ నిర్ధారణ అయిందని మనకు అసహరణ ఉప్పు ఏది లేదని ఆయన చెప్పారు ఐదు నెలల శిష్యులే ఆందోళన అక్కర్లేదని ఇది పాత వైరస్యని కేంద్రం ప్రకటించిందని ఆయన చెప్పారు హెచ్ఐవి పి ఉన్నట్లు సాధారణ ఆరోగ్య పరీక్షల నివేదికలో బయటపడిందని మూడు నెలల చిన్నారి ఇప్పటికే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ గా మరో చిన్నారులుకుంటుందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయని ఆయన తెలిపారు హెచ్ఎం పివి కేసులనవి భర్త వైద్య పరిశోధన మండలి ఐసిఎంఆర్ పకడించదని చెన్నైలో ఇద్దరు శిష్యులకు ఈ వైరస్ దొరికినట్లు నిర్ధారణ అయిందని జ్వరం జలుబు దగ్గ షేక్ పేట్ ప్రైవేట్ హాస్పటల్ చేరిన చేసిన వీరి నుంచి నమోదు సేకరించి పరీక్షించగా ఈ విషయం తేలిందని సంబంధిత వర్గాలు తెలిపాయని ఆయన తెలిపారు రాష్ట్రంలో హెచ్ఎంపివి కేసులేవి భారతీయ వైద్య పరిశోధన మండలి ప్రకటించిందని శిష్యులకు ఈ బోయిన సోకినట్లు నిర్ధారణ అయిందని జ్వరం జలుబు దగ్గుతో చెట్ పేట్ ప్రైవేట్ ఆస్పత్రి వచ్చేది వీరి నుంచి నమూనా సేకరించి పరీక్షించగా ఈ విషయం తేలినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయని ఆయన చెప్పారు మన రాష్ట్రంలో ఈ వ్యాధి విషయంలో ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన చెప్పారు శీతకాలంలో శ్వాసకోశ సమస్యలు పెరగడం సహజమే ఏదో ఒక వ్యాధి కారణం వల్లనే ఈ కేసులు పెరుగుతున్నాయని పెరుగుతున్నట్లు హాజరు లేవని ఆయన తెలిపారు ఈ వైరస్ పై అప్రమత్తత ఆందోళన అవసరం లేదన్న ఆరోగ్యశాఖ ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని ఆయన సూచించారు ఇది పాత వైరస్ అన్న రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్త మైనట్లు ఆయన తెలిపారు రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారని హైదరాబాద్ ప్రవేట్ ఆసుపత్రి చిన్నారికి హెచ్ఎంపివి సోకినట్లు సోమవారం ప్రచారం అయిందని అధికారులు దృష్టికి రావడంతో దీనిపై వైద్య ఆరోగ్యశాఖ అధికారుల బృందం పరిచిన జరిపిందని కేసుసంబంధించిన సమగ్ర సమాచారాన్ని తనకు అందించాలని ఆస్పత్రిలో చూసినట్లు ఆయన తెలిపారు ఇప్పటికైతే హెచ్ఎం పివి నిర్ధారణ కాలేదు కాబట్టి అత్యవసర అత్యవసర ప్రచారాన్ని వ్యక్తులకు తీసుకు వెళ్ళవద్దని ఆయన తెలిపారు కేంద్ర ఆరోగ్య శాఖ సూత్రాలను పాటించాలని ఆయన అన్నారు జిల్లా అధికారులను అప్రమత్తం చేశామని ఆయన తెలిపారు తప్పుడు ప్రచారం చేస్తే ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని డాక్టర్ బి.రవీందర్ నాయక్ హెచ్చరించారు

# నేడు ట్రస్మా కార్యవర్గ సమావేశం: సాధుల మధుసూదన్

- ■ ముఖ్యఅతిథిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు
- ■ హాజరుకానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్ గౌడ్
- ■ పలువురు ఎమ్మెల్యేలు... ఎమ్మెల్సీలు రాకకు ఏర్పాట్లు పూర్తి చేసిన ట్రస్మా నేతలు

**పటాన్‌చెరు, నవభూమి ప్రతినిధి:** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ బాడీ సభ బుధవారం నిర్వహించనున్నారు. పటాన్ చెరులోని ఎస్.వీ.ఆర్ గార్డెన్స్ లో భారీ ఎత్తున సన్నాహాలు చేస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి లు తెలిపారు. సోమవారం పటాన్ చెరులోని ఎస్.వీ.ఆర్ గార్డెన్స్ లో ఏర్పాట్లను పర్యవేక్షించిన సందర్భంగా వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, గౌరవ అతిథులుగా రోడ్లు, భవనాలు, సినిమా శాఖ



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రత్యేక ఆహ్వానితులుగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రికి సలహాదారు వేమ నరేందర్ రెడ్డి,పటాన్‌చెరు ఎమ్మెల్యే జి. మహిపాల్ రెడ్డి, వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నైనీ రాజేందర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, జె డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే. రామ్ చంద్ర నాయక్, శాసనమండలి సభ్యులు, ప్రొఫెసర్ ఎం. కోదండరాం,శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి తదితరులు హాజరవుతారని చెప్పారు. కార్యక్రమం షెడ్యూల్: భోజనం: మధ్యాహ్నం 1:00 నుండి 2:00 గంటల వరకు సమావేశం: మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఈ సమావేశంలో విద్య, పాఠశాల నిర్వహణ, మరియు తెలంగాణలోని విద్యా రంగంపై ప్రభావం చూపుతున్న విధానాలపై ప్రధానమైన చర్చలు జరుగనున్నాయి. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ సమావేశంలో ట్రస్మా సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె వినయ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

# టిఎన్‌జిఓ మాక్స్ లిమిటెడ్ 2025 డైరీ క్యాలెండర్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేతుల మీదుగా విడుదల





**ఖైరతాబాద్ జనవరి 07 (నవభూమి ప్రతినిధి)-** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్, హైదరాబాద్ జిల్లా, హైదరాబాద్ సిటీ మరియు భాగ్యనగర్ టి ఎన్.జి ఓ మక్స్.లిమిటెడ్ 2025 డైరీ క్యాలెండర్‌ను ముఖ్య అతిథి శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్, గౌరవనీయులైన స్పీకర్, శాసనసభ, ఎం.డీ.అలీ షబ్బీర్, ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్సీ శ్రీ. కోదండరాం, శ్రీ.అద్దంకి దయాకర్, టీ జి పి సి సి అధికార ప్రతినిధి, శ్రీ.మారం జగదేశ్వర్, అధ్యక్షుడు డా . ఎస్ ఎమ్ హుస్సేని (ముజీబ్) ప్రధాన కార్యదర్శి, టి ఎన్ జి ఓ స్, సెంట్రల్ యూనియన్, తెలుగు లలితకళా తోరణంలో విశిష్ట అతిథులు మంత్రులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి (33) జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, కార్యనిర్వాహక, ప్రాథమిక సభ్యులు, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ మరియు పదవీ విరమణ పొందిన ఉద్యోగులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టిఎన్‌జిఓలు, సెంట్రల్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మారం జగదీశ్వర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎల్లవేళలా ముందుండి ప్రభుత్వ పథకాలను విజయవంతం చేస్తారని అన్నారు. 2024లో కొత్తగా 8826 జూనియర్ అసిస్టెంట్లు, 426 మంది సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 1056 పారామెడికల్ సిబ్బందిని నియమించినందుకు వారు ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులను తీసుకువచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డీఏను విడుదల చేయాలని, పీఆర్‌సీని అమలు చేయాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలని, ఓపీఎస్‌ను ప్రవేశపెట్టాలని, లైబ్రరీ, అగ్రికల్చర్ మార్కెటింగ్, ఎయిడెడ్ స్కూల్స్ కాలేజీల ఉద్యోగులకు 010 కింద జీతం అమలు చేయాలని, కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, జి ఓ 317. సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని మనవి చేసారు. పోలీసు శాఖ, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా, లలితకళా తోరణం సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ప్రజలందరికీ విందు ఏర్పాటు చేశారు.

# 18వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం -కౌన్సిలర్ పంగ హరిబాబు



**నాగారం,జనవరి7,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులోని సాయి సంజీవ నగర్ కాలనీ లో స్థానిక కౌన్సిలర్ పంగా హరిబాబు ఆధ్వర్యంలో రూ.1,30 వేల రూపాయలతో నూతన సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకస్థాపన చేశారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ముఖ్యఅతిథి నాగారం మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గూడూర్ అశోక్ గౌడ్,కౌన్సిలర్ అన్నం రాజ్ సుమిత్ర సురేష్,కాలనీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీశైలం యాదవ్, మధు, రమేష్ నాయక్, రాజు నాయక్, కాలనీ ప్రెసిడెంట్ విజయ్, స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ నియోజకవర్గానికి రూ.30 కోట్ల నిధులు మంజూరు చేయండి

## జిహెచ్ఎంసి కమిషనర్‌ను కోరిన పరమేశ్వర్ రెడ్డి



**కాప్రా,జనవరి7,(నవభూమి న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం రూ.30 కోట్ల నిధులు కేటాయించాలని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కమిషనర్ ఇలంబర్తిని కోరడం జరిగింది. మంగళవారం ఉప్పల్ నియోజక వర్గ ఇంచార్జీ పరమేశ్వర్ రెడ్డి జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఉప్పల్ నియోజకవర్గంలో 10 డివిజన్లకు ఒక్కొక్క డివిజన్ కు మూడు కోట్ల చొప్పున మొత్తం రూ.30 కోట్ల నిధులను కేటాయించాలని కమిషనర్ ను కోరడం జరిగింది.

# ఎలమంచిలి వరుణ్‌కు ఉత్తమ సేవా రత్న ఎక్సెలెన్స్ అవార్డు

**కూకట్‌పల్లి, జనవరి 07, (నవభూమి ప్రతినిధి) :** గాడ్ సన్ హెూలి స్పిరిట్ టెక్నికల్ అకడామి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గ్రాడ్యుయేషన్ 2025 డే కార్యక్రమంలో భాగంగా అవార్డు కార్యక్రమం నిర్వహించారు. ఈ గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమంలో ఎలమంచిలి వరుణ్ కు ఉత్తమ సేవా రత్న ఎక్సెలెన్స్ అవార్డు అందజేశారు. ఆయన సేవలను గుర్తించి అవార్డు అందజేసిన గుడ్ న్యూస్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ న్యూ యార్క్ వారికి, ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ఎం.వి.ప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వెంటనే అమలు చేయాలంటూ తహసిల్దార్‌కు వినతి పత్రం




**కాప్రా,జనవరి7,(నవభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ 2023లో కామారెడ్డి బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్ ప్రకటిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో రాగానే ప్రస్తుతం ఉన్న బీసీల 23% ఉన్న రిజర్వేషన్లను 42% పెంచుతామని బీసీ డిక్లరేషన్ ప్రకటించిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినను బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరికి వ్యతిరేకంగా రాష్ట్ర బిజెపి ఓ బిసి మోర్చా రాష్ట్రంలోని తాసిల్దార్ లకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే కల్పించాలని వినతి పత్రాలు ఇవ్వాలని పిలుపు మేరకు మంగళవారం బిజెపి ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కాప్రా తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసి మా నిరసనను ప్రభుత్వానికి తెలియజేయాలని కోరడమైనది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీ 42 శాతం రిజర్వేషన్లను వెంటనే ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా తరఫున డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా ఓబిసి మోర్చా జిల్లా నాయకులు రేగొండ వెంకటేశ్వర్లు, బిజెపి సీనియర్ నాయకులు ఎం.లక్ష్మణ్ గౌడ్, తాళ్ల ఆనంద్ గౌడ్, రాష్ట్ర ఓబిసి మోర్చా ఐటీ సెల్ కో- కన్వీనర్ పరికిబండ సందీప్, డివిజన్ 2 అధ్యక్షులు కే రమేష్ యాదవ్ , డివిజన్ 3 అధ్యక్షులు డి నాదం, చిత్తారి ముదిరాజ్, రాజు వంశరాజ్, సోమేష్ నాయుడు, వి రాంబాబు, విద్యాసాగర్, కె రామారావు, ఇస్లావత్ హరినాయక్, రజనీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, సీతారాం రెడ్డి ,ప్రభాకర్ రెడ్డి , పృధ్వి,ఇతర బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డా.పెండెం నాగభూషణం



**కుత్బుల్లాపూర్ - జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ కు చెందిన డా.పెండెం. నాగభూషణం ఎన్నికయ్యారు.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ డా.పెండెం. నాగభూషణం కి తెలంగాణ రాష్ట్ర కమిటీ లో సహాయ కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాని అందజేశారు. ఈసందర్భంగాడా. పెండెం. నాగభూషణం మాట్లాడుతూ నియామక పత్రం అందజేసినందుకు చాలా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో అప్పం శ్రీనివాసరావు,సామల వెంకటేశం , ఒడిచేర్ల మారుతి , వల్లకాటి శ్రీను విష్ణు , గోవర్ధన్, ఆంజనేయులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు హైదర్ నగర్ డివిజన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన: ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, జనవరి 07,(నవభూమి ప్రతినిధి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో బుధవారం రూ.61.50 లక్షల వ్యయంతో సి సి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావుతో పాటు జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి శ్రీరామ్ నగర్ కాలనీ లో రూ.20.30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి సి రోడ్ నిర్మాణ పనులకు, హెచ్ఎంటీ హిల్స్ లో రూ.20.20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సి సి రోడ్ నిర్మాణ పనులకు, సమత నగర్ కాలనీ హెచ్డిఎఫ్సి బ్యాంక్ వద్ద రూ.21.00 లక్షల వ్యయంతో చేపట్టనున్న సి సి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. హైదర్ నగర్ డివిజన్ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్లు, ఏరియా కమిటి మెంబర్లు, కాలనీ వాసులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్ - జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ లింగాల గంగాధర్ నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, రామచంద్రనాయక్, మౌలేశ్వరరావు, శ్రీనివాసరాజు మీసాల రాజ, ప్రశాంత్ రెడ్డి, గిరీష్, కృష్ణ, రాజు యాదవ్, మొరంపూడి శ్రీనివాస్, రఘు, రాయల దీపక్ తదితరులు పాల్గొనడం జరిగింది.రాయల దీపక్ నూతన సంవత్సరం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముప్పు బిక్షపతి, లింగాల గంగాధర్, బాలకృష్ణ, రామచంద్రనాయక్, మౌలేశ్వరరావు, శ్రీనివాసరాజు మీసాల రాజ, ప్రశాంత్ రెడ్డి, వీరబాబు,కృష్ణ, రాజు యాదవ్, మొరంపూడి శ్రీనివాస్, రఘు, లక్ష్మణ్ తదితరులు పాల్గొనడం జరిగింది....

# గురుదేవ్ విద్యాలయంలో ఆడపిల్లలకు ఆరోగ్య రక్షణపై అవగాహన సదస్సు

**చర్ల జనవరి 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో ఆడపిల్లల ఆరోగ్య పరిరక్షణ పై గురుదేవ్ విద్యాలయం లో అవగాహనా కార్యక్రమం చర్ల గురుదేవ్ విద్యాలయంలో హై స్కూల్ విద్యార్థినులకు డాక్టర్ పూజ (బి.హెచ్. ఎం.ఎస్ ఆయుషి హెూమియో) డాక్టర్ హారిక సి.ఎ.ఎస్ చే అవగాహనా కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్లు హైస్కూల్ విద్యార్థినులతో మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం గురించి, వ్యక్తిగత పరిశుభ్రతకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పీరియడ్స్ సమయంలో ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అని, సరియైన మంచినీరు తాగకపోవడం వల్ల ఏర్పడే సమస్యలు, జంక్ ఫుడ్ తీసుకోవడం వల్ల భవిష్యత్ లో వచ్చే అనర్థాలు ఎంతో వివరం గా తెలియజేశారు. విద్యార్థినులు అడిగిన సందేహాలను నివృత్తి చేసారు.

## కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్‌కు ప్రసిద్ధ అమెరికన్ యూనివర్శిటీస్ నుండి ప్రఖ్యాత గౌరవ డాక్టరేట్



**ఖైరతాబాద్, జనవరి 07( నవభూమి ప్రతినిధి),** ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఎంఏబీఈడీ కవి సినీ గీత రచయిత గాయకులు సమాజసేవకులు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హెూల్డర్,ప్రసిద్ధ అమెరికన్ యూనివర్సిటీస్ నుండి ప్రఖ్యాత గౌరవ డాక్టరేట్ గ్రహీత జాతీయ జనసేవ సద్భావన పురస్కార గ్రహీత సకల కళా సామ్రాట్ కళాబంధు అవార్డుల గ్రహీత సూపర్ సక్సెస్ఫుల్ మ్యాన్ ఆఫ్ 2022 విశిష్ట అవార్డు గ్రహీతప్రతిష్టాత్మకరమైన డాక్టర్ అంబేద్కర్ డాక్టర్ ఎన్టీఆర్ డాక్టర్ ఘంటసాల డాక్టర్ సినారె డాక్టర్ దాశరథిల పురస్కార గ్రహీతలెజెండరీ సింగర్ డాక్టర్ పద్మభూషణ్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం గారి స్ఫూర్తి పురస్కార గ్రహీతలెజెండరీ నటులు మైటీ మెగాస్టార్ డాక్టర్ పద్మభూషణ్ చిరంజీవి గారి స్ఫూర్తి పురస్కార గ్రహీతఅభ్యుదయ కళా సేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుభారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుసెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులుతెలంగాణ బాలోత్సవ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుకొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణ

## మారుతి నగర్‌లో సమస్యల పరిష్కరించేందుకు కృషి చేస్తా : మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్



**మల్కాజిగిరి – నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని మారుతి నగర్ లో సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని డివిజన్ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం మారుతి నగర్ అసోసియేషన్ నిర్వాహకులు జగదీష్ గౌడ్ కలసి కాలనీ లో నెలకొన్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయనకు నూతన సంవత్సర శు భాకాంక్షలు అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ బోర్ వాటర్ నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని వెంటనే బోర్ మోటార్ బిగించి నీటి సరఫరా చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా జగదీష్ గౌడ్ స్పందిస్తూ తన సొంత ఖర్చులతో కాలనీవాసులు కోరిన విధంగా పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శంకు,మూర్తి, జయంత్, రాము,శర్మ, సంతోష్,రఘు, అరవింద్, వెంకటేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 9న బాలికల ఫుడ్ బాల్ పోటీలు ప్రారంభం

**రామకృష్ణాపూర్ జనవరి 07 నవభూమి–** ఖేలో ఇండియా గేమ్స్ లో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీన స్థానిక ఠాగూర్ స్టేడియంలో అండర్ 13 ఫుట్ బాల్ బాలికల పోటీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పిన్నింటి రఘునాథ రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఛాంపియన్షిప్ గేమ్స్ కోసం తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఏడు జట్లు పాల్గొననున్నాయని తెలిపారు

## రొమ్ము క్యాన్సర్ పరీక్ష అవగాహన శిబిరం కార్యక్రమాన్ని ప్రారంభించిన కౌన్సిల్స్ శంభీపూర్ క్రిష్ణ








**కుత్బుల్లాపూర్– జనవరి 7:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని గాగిల్లాపూర్ లోని గ్రామ పంచాయతీ ఆవరణలో ఈరోజు గ్రాన్యూల్స్ కంపెనీ ఏఐజీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత రొమ్ము క్యాన్సర్ పరీక్ష అవగాహన శిబిరంను జ్యోతి ప్రజ్వల చేసి కార్యక్రమంను ప్రారంభించిన పాల్గొన్నారు కౌన్సిల్స్ శంభీపూర్ క్రిష్ణ ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంతటి చక్కటి కార్యక్రమం నిర్వహిస్తున్న గ్రాన్యూల్స్ ఏఐజీ హాస్పిటల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. మొబైల్ ఉమెన్ క్యాన్సర్ స్క్రీన్ సెంటర్ ను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.. ఈ సేవలు విస్తరించాలని వారు ఆకాంక్షించారు. తనవంతు సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కుంటి అరుణ నాగరాజు, కొర్ర శంకర్ నాయక్, సుధాకర్ రెడ్డి, భరత్ కుమార్, డియంహెచ్వో డా.రఘునాథ్ స్వామి, గ్రాన్యుల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి, ఏఐజీ హాస్పిటల్ డా.ప్రజ్ఞా చిగురుపాటి, సీనియర్ నాయకులు మోర అశోక్, యువ నాయకులు విష్ణు యాదవ్, ఉపాధ్యాయులు రాజేష్, డాక్టర్లు, ఆశా వర్కర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవన విలువలను తెలియజేసే వేమన పద్యాలు

**సత్తుపల్లి, నవభూమి, జనవరి 7 :** మానవ జీవన విలువలను తెలియజేసే వేమన పద్యాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని మండల విద్యాధికారి నక్క రాజేశ్వరరావు అన్నారు. వేమన పద్యాలు నైతిక, మానవీయ విలువలను పెంపొందిస్తాయన్నారు. మాతృభాష పట్ల మమకారాన్ని పెంచుతాయని వేమన శత జయంతిని పురస్కరించుకొని విశ్వశాంతి విద్యాలయాన్ని పోటీలకు వేదికగా చేశారు. ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురం వేమన ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేమన జయంతిని పరిష్కరించుకొని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో 100 పాఠశాలలను వేమన పద్య పోటీలకు ఎంపిక చేశారు. ఈ పోటీలకు తెలంగాణ రాష్ట్రంలో ఎంపికైన పాఠశాలల్లో విశ్వశాంతి విద్యాలయం ముందు నిలిచింది. మంగళవారం విశ్వశాంతి లో పద్య పోటీలు జరిగాయి. అనంతరం రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పోటీలో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్ ,ప్రశంసా పత్రాలు , వేమన పుస్తకాలు బహుమతులుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించేందుకు వేమన పద్యాలు దోహదం చేస్తాయన్నారు. తెలుగు భాషా సామర్థ్యాల సాధనకు వేమన శతకం చక్కని పరిష్కార మార్గం అన్నారు. బాల్యం నుంచి మాతృ భాషలో చదవటం ,రాయటం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## బెల్ట్ షాపులో గంజాయి పట్టివేత



**మణుగూరు జనవరి 7 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ఎస్సై మేడాప్రసాద్ సమితి సింగారం గ్రామంలో ఒక బెల్ట్ షాపులో గంజాయి అమ్ముతున్నారని సమాచారంతో తన సిబ్బందితో సమితి సింగారం గ్రామంలో ఉన్న స్వరూప అనే ఒక మహిళ బెల్ట్ షాప్ దగ్గరికి వెళ్లి తనిఖీ చేయగా అక్కడ సుమారు రెండు కేజీల గంజాయి దొరికింది. ఇట్టి గంజాయినీ ముగ్గురు వ్యక్తులు సరూప, అభి, రమేష్ వాసి మక్రం నలుగురు కలిసి వాసిం అక్రమ యొక్క ఆటోలో వాసిం అక్రమ్ ఒరిస్సా రాష్ట్రం చిత్రకొండ ప్రాంతానికి చెందిన అతనికి పరిచయం ఉన్న నగేష్ అనే వ్యక్తి వద్దకు వెళ్లి అక్కడ నుండి అతని వద్ద నుండి 5800 రూపాయలకు కొనుగోలు చేసి మణుగూరు కి తీసుకువచ్చి ఇక్కడ స్వరూపా తన బెల్ట్ షాప్ వద్ద వచ్చే వ్యక్తులకు అదే విధంగా కాలేజీ దగ్గర ఇతర ప్రాంతంలో వ్యక్తులకు చిన్నచిన్న ప్యాకెట్లుగా చేసి విక్రయిస్తుందని తెలిసింది. చిత్రకొండకు చెందిన నగేష్ అనే వ్యక్తి పరారి లో ఉన్నాడు. పైన పేర్కొన్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కి పంపామని తెలిపారు

## చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

### ఏన్కూర్ ఎస్సై మహమ్మద్ రఫీ




**ఏనుకూరు,నవభూమి, జనవరి 7:** చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఏన్కూర్ ఎస్సై రఫీ కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వం ఆరోగ్య కేంద్రంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తహసిల్దార్ శేషగిరిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ రఫీ మాట్లాడుతూ ఫోక్సో చట్టం, మానవ హక్కులు, మానవ అక్రమ రవాణాలపై ప్రజలు అవగాహన పెంచుకోవాలన్నారు. చట్టాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. వీటితోపాటు ప్రతి ఒక్క పౌరుడు టెక్నాలజీ తో పాటు విధులను గుర్తుంచుకోవాలని కోరారు. బాల్య వివాహాలు అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మైనర్ విద్యార్థులను పనులకు దూరంగా ఉండేందుకు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు బొడ్డపాటి దాసు, రాష్ట్ర అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణి, తేలూరి చిన్న ఏసు, ఆదూరి మని, వైద్యాధికారులు రాములు, మౌనిక, సి హెచ్ ఓ శివరాజు, దుర్గాప్రసాద్, రమణ, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

## బిజెపి కార్యాలయంపై దాడి సరికాదు



**గార్ల, నవభూమి, జనవరి 7:** బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దాడి చేయడం సరైన విధానం కాదని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్ కుమార్ జైన్ మంగళవారం అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజా రోదనగా మారిందని, ప్రజల దృష్టిని మరల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రోజుకొక కొత్త నాటకాన్ని తెరపైకి తెస్తుందన్నారు. కార్యాలయంపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఆయన కోరారు